కోట్లు వెచ్చించారు.. వృథాగా వదిలేశారు! 7
కార్గిల్ యుద్ధవీరులకు నివాళి 8
ఉధృతంగా పారుతున్న లింగంపేట పెద్దవాగు 7
దూర ప్రయాణాలకు చార్జీల తగ్గింపు: ఆర్ఎం 8



నవధాన్యాలతో చేసిన బతుకమ్మలతో యువతులు

లంబాడా గిరిజనుల కట్టుబొట్టు, సంస్కృతీ సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తోంది. గిరిజనుల ఆచారాలు, పండుగలు, సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయి. వారు నిర్వహించుకునే ప్రతి పండుగకూ ఓ ప్రత్యేకత ఉంటుంది. తెలంగాణలోని ప్రతీ ఏడాది శ్రావణమాసంలో వర్షాలు ప్రారంభం అయ్యాక తీజ్ పండుగను జరుపుకొంటారు. గిరిజన వేడుకల్లో తీజ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. బంజారుల సంస్కృతినిని కాపాడుతూ ప్రకృతిని ఆరాధించే పచ్చటి మొలకల పండుగ సందడి తండాలు, గ్రామాల్లో ప్రారంభమైంది. లంబాడీ భాషలో తీజ్ అంటే ఎర్రని ఆరుద్ర, నారు అనే అర్థాలు ఉన్నాయి. సీత్లా భవానీ వేడుకలు ముగించుకున్న అనంతరం బంజారాలు తమదైన పద్ధతిలో పండుగను జరుపుకొంటారు. అవివాహిత యువతులు, బాలికలు నిష్ఠతో తొమ్మిది రోజులు ఉపవాస దీక్షలు చేస్తారు.

• సిరికొండ / ఇందల్వాయి

తీజోత్సవం..

- ప్రారంభమైన గిరిజనుల తీజ్ వేడుకలు
- శ్రావణంలో నెలంతా తండాల్లో సంబురాలు
- ఆచారాన్ని కొనసాగిస్తున్న లంబాడాలు
- తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు
- చెరువులు, వాగుల్లో పచ్చటి నారు బుట్టల నిమజ్జనం
- పెళ్లికాని యువతులకు ప్రత్యేకం

చిరు జల్లులు కురుస్తుండగా, ఏరువాక ముందుకు సాగే సమయంలో శ్రావణంలో తండాల్లో తీజ్ ప్రారంభం అవుతుంది. గ్రామ పెద్దల అనుమతితో ఓ మంచి రోజున పండుగను ప్రారంభిస్తారు. భక్తి పారవశ్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తుంటారు. గిరిజన తండాల్లో యువ తీ, యువకులు ఆట పాటలతో తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే తీజ్ ఉత్సవాల్లో ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. వందల ఏళ్ల నుంచి వస్తున్న ఆచార, సంప్రదాయాలు, సంస్కృతిని గిరిజనులు కాపాడుకునే క్రమంలోనే ఈ పచ్చటి పండుగకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. గిరిజన తండాల్లో శుక్రవారం నుంచి మొదలై నెల రోజుల్లో ఎప్పుడైన తొమ్మిది రోజుల పాటు (మిగతా 8లో..)



నవధాన్యాలతో చేసిన బతుకమ్మలు

- జిల్లా అంతటా ఎడతెరిపి లేని వర్షం
- అన్నదాతల్లో హర్షం
- జోరందుకున్న వరి నాట్లు
- జిల్లా వ్యాప్తంగా 3.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు
- శ్రీరాంసాగర్‌కు స్వల్ప ఇన్‌ఫ్లో
- భారీ వర్షాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా స్పెషల్ అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు





వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు



కురిసిన వాన మురిసిన అన్నదాత

నిజామాబాద్, జూలై26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వరుణుడు కరుణించాడు. వర్షాల కోసం ఎదురు చూసిన జిల్లా రైతులు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో అంతంత మాత్రంగానే వర్షం కురువగా జూలై నెలలోనైనా వర్షం కురుస్తోందని, గత నెలరోజులుగా ఎదురు చూసిన రైతాంగానికి గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఊరటనిచ్చాయి. మేలో కురిసిన వర్షాలతో వరినాట్లు వేసిన రైతాంగం ఇటీవల వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని బయపడగా ఎడతెరపి లేని వర్షాలతో జిల్లా రైతాంగం ఊరట చెందుతున్నారు. నైరుతి ప్రభావంతో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం రాత్రి వరకు ఎడతెరపి లేకుండా జిల్లా అంతటా వర్షం కురుస్తోంది. జిల్లాలోని 17 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, 16 మండలాల్లో లోటు వర్షాపాతం నమోదైంది. గత మూడురోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలతో రైతన్నలు తమ వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. జిల్లావ్యాప్తంగా శనివారం 3.2సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

బోధన్‌లో అత్యధికంగా..

జిల్లాలో బోధన్ డివిజన్‌లో అత్యధికంగా వర్షం కురిసింది. కోటగిరిలో 64.6, రుద్రూర్‌లో 64.2, చందూర్‌లో 62.2, మోస్రాలో 56.2, వర్నిలో 50.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీవర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలకు సీనియర్ ఐఏఎస్‌లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించగా జిల్లాకు నియమితులైన రాజీవ్‌గాంధీ హన్మంతు శనివారం జిల్లాకలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీవర్షాల సూచనల మేరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో స్వల్పంగా ఇన్‌ఫ్లో మొదలైంది. శనివారం సాయంత్రం 6500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా ప్రస్తుతం ప్రాజెక్టు నీటి మట్టం 22.053 టీఎంసీలకు చేరుకుంది. పోతంగల్ మండలం కొల్లూరు - దోమలెగ్డిల మధ్య వర్షాలతో వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బోధన్‌లో కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి శనివారం బోధన్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. షర్బతి కెనాల్‌ను ఆయన పరిశీలించారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

భారీవర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌తోపాటు అగ్నిమాపకశాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08462-220183కి ఫోన్‌చేసి సమాచారం అందించాలని ఆయన సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణశాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలను కూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు, చెరువుల్లో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు.

ఇంకా లోటు వర్షపాతమే..

వర్షాలతో అన్నదాత మొఖంలో ఆనందం కనబడుతున్నా ఇంకా జిల్లాలో లోటు వర్షపాతమే నమోదైంది. ఇప్పటివరకు జిల్లాలో 393.8 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా ఇప్పటివరకు 320.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. జూన్ 1 నుంచి జూలై 26 వరకు 287.7 మి.మీ. వర్షపాతం నమోదైంది. జూన్‌లో 148.8 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా 158.8 మి.మీ. వర్షం కురిసింది. జూన్‌లో 6 మి.మీ. అధిక వర్షపాతం నమోదైంది. జూలైలో మాత్రం లోటు వర్షపాతం నమోదైంది. జూలైలో జిల్లాలో 245 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా 161.3 మి.మీ. వర్షం పడింది. -34శాతం లోటు వర్షపాతం నమోదైంది. గత రెండు రోజుల క్రితం జిల్లాలో 20 మండలాల్లో లోటు వర్షపాతం ఉండగా 13 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో ప్రస్తుతం 17 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా 16 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది.

ఊపందుకున్న వరినాట్లు..

గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలతో రైతులు వరినాట్లను ముమ్మరం చేశారు. గత కొన్ని రోజులుగా జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉండగా ఎడతెరపి లేకుండా (మిగతా 8లో..)



మాట్లాడుతున్న రాజీవ్‌గాంధీ హన్మంతు, హాజరైన అధికారులు

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు
- కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష

నిజామాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి భారీవర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిలువలు, ఇతర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్ ఏరియాలో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున ఆప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతంతోపాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహా ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తమై ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో కొందరు జల దిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తుచేస్తూ అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే అవసరమైన పక్షంలో రాష్ట్రం నుంచి సహాయక బృందాలను పంపించేలా చూస్తామన్నారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లాయంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు చెప్పాలని అధికారులకు సూచించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ భారీ వర్షాలతో వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల (మిగతా 8లో..)

చట్టం ముందు అందరూ సమానులే

- జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతలక్ష్మి



మాట్లాడుతున్న న్యాయాధికారి భారతలక్ష్మి



మోర్తాడ్‌లో మాట్లాడుతున్న సీపీ

ఏర్గట్ల/మోర్తాడ్, జూలై26 (ఆంధ్రజ్యోతి): చట్టం ముందు అందరూ సమానులేనని, గ్రామ అభివృద్ధి కమిటీలు గ్రామ బహిష్కరణలు, జరిమానాలు విధించడం నేరమని జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్ భారతలక్ష్మి అన్నారు. శనివారం మోర్తాడ్ మండలంకేంద్రంలో, ఏర్గట్లలోని తాళ్లరాంపూర్ గ్రామంలో వేర్వేరుగా జిల్లా న్యాయ సేవాఅధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం గ్రామాభివృద్ధి కమిటీలు ఏర్పాటయ్యాయి.. ఏ ఐపీసీ సెక్షన్ ప్రకారం బహిష్కరణలు, జరిమానాలు విధిస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. జాతి, కుల, మత, లింగ ప్రతిపాదికన ఎవరినీ వివక్ష చూపొద్దని రాజ్యాంగం చెబుతుందన్నారు. గ్రామాభివృద్ధి కమిటీలు మంచి పనులు చేస్తున్నామన్న ముసుగులో నేరాలకు పాల్పడితే పట్టుకోవడానికి పోలీసులు ఉన్నారని, నేరాలు రుజువైతే శిక్షలు వేయడానికి తాము ఉన్నాయని చెప్పారు. కొందరు చట్టాలను అతిక్రమిస్తూ ఇష్టారీతిని ప్రవర్తిస్తే ఊరుకునేది లేదన్నారు. పోలీసు కమిషనర్ సాయి చైతన్య మాట్లాడతూ వీడీసీలు గ్రామాల అభివృద్ధికి మాత్రమే పనిచేయాలని, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించి చట్టాలను ఉల్లఘించడం సరికాదని, తమకు ఇష్టం వచ్చినట్లు చేస్తే వీడీసీ భవనాలు, వారివచ్చే ఆదాయంతో పాటు కారకులపై చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో వీడీసీలు చేస్తున్న అరాచకాలపై ప్రజాసంఘాల నాయకులు వేదిక్పై మాట్లాడారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత విదేశాలకు వెళ్లే సమయంలో పోలీస్ క్లియరిన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని, కేసులలో ఇరికిన యువతకు పాస్‌పోర్టు సైతం రాధని సీపీ వివరించారు. కార్యక్రమంలో నిజామాబాద్, ఆర్మూర్ న్యాయమూర్తులు, అడ్వకేట్‌లు, పోలీస్‌శాఖ అధికారులు, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఏ వివేకానందరెడ్డి, భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనా రా యణ, ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ మల్లయ్య, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

జీజీహెచ్‌ను పరిశీలించిన కలెక్టర్, బోధన్ ఎమ్మెల్యే



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్, జూలై26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పరిశీలించారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'పెద్దాసుపత్రికి సుస్తీ' అనే కథనానికి ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ స్పందించారు. జీజీహెచ్‌లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షించారు. జీజీహెచ్‌లో డ్రైనేజీ వ్యవస్థను టాయిలెట్లను చక్కదిద్దాలని లీకేజీలను అరికట్టాలని ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందు భాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి నెలరోజుల్లోగా పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణపరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్‌తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఒక్కో విభాగం వారిగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఇంకా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలను మరింత మెరుగుపర్చాలని అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతీరోజు 1800 నుంచి 2వేల మంది వరకు ఓపీ నమోదు అవుతున్నందున దీన్నిదృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపరిచేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను (మిగతా 8లో..)

తెలంగాణ వర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల!

డిచ్‌పల్లి, జూలై26 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకానుంది. ఈనెల 28న ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. జూన్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టరెడ్డి టీయూ కామర్స్ అసోసియేషన్‌కు హాజరైన సమావేశంలో వీసీ యాదగిరి రావు రిజిస్ట్రార్ యాదగిరిలు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని బాలకిష్టరెడ్డి సీఎంవో కార్యాలయానికి కు తీసుకెళ్లినట్లు ఉన్నతాధికారుల వర్గాలు 'ఆంధ్రజ్యోతి'తో తెలిపాయి. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి కూడా కళాశాల మంజూరు చేయాలని సీఎంకు విన్నవించారు. ఈ నేపథ్యంలో బీటెక్ సీఎస్ఈ తోపాటు కంప్యూటర్ సైన్స్‌లో స్పెషలైజేషన్ సంబంధించి 3కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ కళాశాల ఏర్పాటుపై హామీ ఇచ్చారని, కళాశాల మంజూరు ఉత్తర్వులు రెండ్రోజుల్లో వచ్చే అవకాశం ఉందని వీసీ తెలిపారు.

నీటి మట్టాన్ని పరిశీలిస్తూ ఏఈఈ మృతి



నితిన్ మృతదేహం

నిజామాబాద్,జూలై26(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామ శివారులో రాళ్లవాగు చెక్‌డ్యామ్‌లో నీటిమట్టం పరిశీలించేందుకు వెళ్లి యువ ఇంజనీర్ నితిన్ (30) మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. హైదరాబాద్‌కు చెందిన నితిన్ 2024 అక్టోబర్‌లో ఏఈఈగా ఉద్యోగం పొంది శుక్రవారం సాయంత్రం రాళ్లవాగు చెక్‌డ్యామ్‌లో నీటిలెవెల్స్ తీసేందుకు తోటి సిబ్బందితో కలిసి నీటిలోకి దిగి గుండెపోటుతో మృతిచెందాడు. నీటి లెవల్స్ తీసేందుకు వెళ్లిన నితిన్ ఒక్కసారిగా కుప్పకూలాడు. సమాచారం తెలుసుకున్న కమ్మర్‌పల్లి ఎస్సై అనీల్‌రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉద్యోగం సాధించి ఏడాది గడవకముందే నితిన్ ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

ఎస్సారెస్పీలోకి పెరిగిన వరద

- ప్రాజెక్టులోకి 7,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మెండోర, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో, పరిసరా ప్రాంతాల్లో కురిసి వర్షాలకు ప్రాజెక్టులోకి 7500 క్యూసెక్కుల స్వల్ప వరద వచ్చి చేరిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091.00 అడుగులు, 80.5 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రానికి 1069.1 అడుగులు, 21.882 టీఎంసీల నీటి నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూన్ 1 నుంచి ఎగువ ప్రాంతాల నుంచి 12టీఎంసీల వరద నీరు వచ్చిందని అధికారులు చెప్పారు.

ఉపాధ్యాయుల పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్

నిజామాబాద్, జూలై26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఏడాది కాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పదోన్నతులకు సంబంధించిన ఫైల్‌పై సీఎం సంతకం చేసినట్లు తెలుస్తోంది. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు ఇచ్చేందుకు విద్యాశాఖ సన్నద్ధం అవుతోంది. గతంలో ఉపాధ్యాయ సంఘాలు వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని విజ్ఞప్తులు చేసిన దరిమిల ఇటీవల ప్రభుత్వం పదోన్నతులపై కసరత్తు చేస్తోంది. ఈ మేరకు విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తుండగా పదోన్నతుల షెడ్యూల్‌పై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. పదోన్నతుల కోసం విద్యాశాఖ అధికారులు ఇప్పటికే సీనియారిటీ జాబితాను సిద్ధం చేయగా ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే పదోన్నతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



తల్వేద ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

నందిపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శనివారం నందిపేట మండలంలోని తల్వేద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాయ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షల విలువ చేసే స్కూల్ యూనిఫాం, టైలు, బెల్టులు, షూ, ఐడెంటి కార్డులు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. అంతే కాకుండా 10వ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబర్చిన 36 మంది విద్యార్థులకు ఒక్కోక్కరికి రూ. 10వేల చొప్పున నగదు ఫౌండేషన్ చైర్మన్ రాహుల్‌తో కలిసి డీఈవో అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు పట్టుదలతో చదివితే వారి భవిష్యత్తుకే బంగారు బాట వేసినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రాజ్ గంగారెడ్డి,మండల విద్యాధికారి అవదూత గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మాక్లూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ గ్రామానికి చెందిన మహమ్మది (57) అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతురాలు మహమ్మది తన కుమారుడు షేక్ సోహెల్ మరో కుమారుడి భార్య సాధియా ఆమె ఇద్దరు పిల్లలతో శనివారం నిజామాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్తుండగా దాస్‌నగర్ జంక్షన్ వద్ద నిజామాబాద్ వైపు మళ్లుచుండగా అదే సమయంలో నిజామాబాద్ వైపు నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు అతి వేగంగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టింది. దీంతో కారులో ఉన్న మహమ్మదికి తీవ్ర గాయాలు కాగా జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. కారు నడుపుతున్న షోహెల్, షోహెల్ వదిన సాధియా తో పాటు ఇద్దరు పిల్లలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతురాలి భర్త షేక్ షైమాద్ ఫిర్యాదు మేరకు ఆర్టీసి బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్‌కు మాతృవియోగం

భిక్కనూరు,జూలై 26(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి మృత్యుమూర్తి కొమ్ముల లింగమ్మ(90) మతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. లింగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. లింగమ్మ అంత్యక్రియలు ఆదివారం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విసయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు తిర్మల్‌రెడ్డిని పరామర్శించారు.

అదుపు తప్పి లారీ బోల్తా

ఎల్లారెడ్డి రూరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని రుద్రారం గ్రామ ప్రధాన రహదారిపై ఎర్రారం గేటు సమీపంలో మూలమలుపు వద్ద శనివారం లారీ అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. రుద్రారం నుంచి ఎల్లారెడ్డి వరకు సుమారు 12కిలోమీటర్ల రహదారిలో అనేక మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయని, ప్రస్తుత వర్షాకాలం కావడంతో రోడ్లపై మూలమలుపుల వద్ద చెట్ల కొమ్మలు విచ్చలవిడిగా పెరిగి ఎదురువచ్చే వాహనాలు కనిపించకుండా చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

వివాహిత ఆత్మహత్య

భీమ్‌గల్ రూరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెజ్జోరా గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రతిభ (35) అనే వివాహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు గత కొంత కాలం నుంచి మానసిక వ్యాధితో బాధపడుతున్నదని తెలిపారు. మృతురాలి తండ్రి శనివారం భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మేకల సంతలో బైక్ చోరీ

నవీపేట,జూలై26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం జరిగిన మేకల సంతలో బైక్ చోరీకి గురైంది. రెంజల్‌కు చెందిన న్యాంతబాద్ ఆనంద్ అనే మేకల వ్యాపారి మేకలను కొనుగోలు చేయడానికి బైక్‌పై వచ్చి సంతలో ఉన్న షెడ్డు పక్కన నిలిపి ఉంచాడు. తిరిగి వచ్చే సరికి తన హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్ కనిపించలేదు. బైక్ చోరీ విషయంపై బాధితుడు నవీపేట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు.

ఇసుక లారీ పట్టివేత

కోటగిరి,జూలై26(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కొల్లూర్ గ్రామ శివారులో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని పట్టుకున్నట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. సాలూర మండలంలోని హున్స గ్రామం నుంచి ఇసుకను లారీలో తరలిస్తుండగా కొల్లూర్ శివారులో పట్టుకుని స్టేషన్‌కు తరలించామన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జానకంపేటలో చోరీ

ఎడపల్లి,జూలై26(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో శనివారం ఉదయం తెల్లవారు జామున మిద్దె గోదావరి అనే మహిళ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో దాచిన 8 గ్రా ముల బంగారు ఆభరణాలతో పాటు పది తులాల వెండి పట్టీలను ఎత్తుకెళ్లారు. దొంగతనం జరిగినట్లు నిర్ధారించుకున్న మహిళ ఎడపల్లి పోలీసు లకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించారు. అనంతరం మిద్దె గోదావరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని భిక్కనూరు గ్రామానికి చెందిన ఒక యువతి అదృశ్యమైనట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరు గ్రామానికి చెందిన సాయవ్వ అబ్రహాంకు ఇద్దరు సంతానం కలరని, పెద్దకూతరుకు వివాహమై వెళ్లిందని, ప్రస్తుతం ఇంటి వద్ద సాయవ్వ, అబ్రహాంతో చిన్న కూతురు సౌందర్య(20) ఇంటివద్ద ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న ఆదివారం ఉదయం చర్చికి వెళ్లి వద్దామని సాయవ్వ తన కూతరును అడగగా నువ్వు వెళ్లు నేను తర్వాత వస్తానని తల్లికి చెప్పడంతో ఆమె ముందు వెళ్లిందని, తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో తన కూతురు కనిపించకపోవడంతో వెంటనే చుట్టు ప్రక్కల తెలిసిన వారి వద్ద కుటుంబసభ్యులు వెతకగా ఆమె ఆచూకీ లభిం చకపోవడంతో ఎల్లారెడ్డి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ఎల్లారెడ్డి,జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసాని పేట్ శివారులోని సొసైటీ కార్యాలయం వద్ద ఓ గేదె శనివారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. గండి మాసానిపేట గ్రామానికి చెందిన తరికొప్పుల సంగమేశ్వర్‌కు చెందిన గేదె విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తూ కంచ లేకపోవడంతో వెళ్లి సపోర్ట్ తీగకు తగిలింది. ఈ తరుణంలో విద్యుత్ సరఫరా కావడంతో సంఘటన స్థలంలోనే పాలిచ్చే గేదె మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.90 వేల పై చిలుకు ఉంటుందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ శాఖ నుండి తనకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజాధనాన్ని భ్రష్టు పట్టించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రెంజల్/బోధన్,జూలై26(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ప్రభుత్వం అంటేనే భ్రష్టు పట్టించిన ప్రభుత్వమని, ప్రజాధనాన్ని భ్రష్టు పట్టించిన ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం సాటాపూర్‌లో నూతన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాధనాన్ని భ్రష్టు పట్టించిందని, అది బీఆర్‌ఎస్‌కే సాధ్యమన్నారు. గత పదేళ్ల అధికారం చేపట్టి ప్రజా ధనాన్ని లూటీ చేసిందని, పదేళ్లలలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించిందని అన్నారు. గడిచిన కొద్దికాలంలోనే ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రెంజల్ మండలంలో 505నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు అందించారు. గడిచిన పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని ప్రజలు బీఆర్‌ఎస్ పాలనపై విసుగు చెంది కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టతారని అన్నారు. రైతులు ఆయిల్ పామ్‌పంటలను సాగు చేసుకున్నట్లయితే అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు రెంజల్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై స్థలాన్ని పరిశీలించడం జరిగిందని మండల రైతులకు ఫ్యాక్టరీ అందుబాటులో ఉంటుందని రైతులు ఆయిల్ పామ్‌పంట సాగు చేసి అధిక దిగుబడులు సాధించి లాభాలు ఆర్జించవచ్చన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని సంక్షేమ విధాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, ఏకకాలంలో రుణమాఫీ, మహిళ సంఘాలకు రుణమాఫీ రుణాలు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ప్రతి గ్రామంలో నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందజేయడం


రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్

జరిగిందన్నారు.తాము అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఎస్‌వో అరవింద్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, తహసీల్దార్ మమత, ఎంపీడీవో కమలాకర్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, జావీదొద్దీన్, గయాస్, సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మె శ్రీను, యూత్ కాంగ్రెస్ బోధన్ అసెంబ్లీ అధ్యక్షులు కార్తీక్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గైనికిరణ్, రామాలయ చైర్మన్ గోసుల శ్రీనివాస్, నితిన్,ఎంఎల్ రాజు, ఖుద్దుస్, నర్సయ్య, యోగేష్,సురేష్, సద్దాం,తదితరులు పాల్గొన్నారు.

● అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోధన్: జిల్లాలో కురుస్తున్న వర్షాలకు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ, అనిల్ టాకీస్ చౌరస్తా తదితర ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం మున్సిపాలిటీ సమావేశం మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. చెరువులు, కాలువలు, కుంటల వద్దకు చిన్న పిల్లలు వెళ్లకుండా చూడాలన్నారు.పురాతన మైన ఇళ్లలో నివసిస్తున్న వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి పలు సూచనలు చేశారు.

● ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదేనని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే బోధన్ మున్సిపాలిటీకి 17మంది కొత్త సిబ్బంది వచ్చారన్నారు. ప్రభుత్వ అధికారులను ప్రజలు, నాయకులు ఇబ్బందులు పెట్టవద్దన్నారు. ఇళ్లను అసెస్‌మెంట్, కొలతలు చేయడానికి అధికారులు వస్తున్నారని వారికి ప్రజలు సహకరించాలన్నారు.నిరుద్యోగ యువత భవిష్యత్ కోసం నూతన ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసుకుందామన్నారు. ఉర్దూ హాల్‌లో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి శుభకార్యాలు జరగలేదని, ఉర్దూహాల్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశామన్నారు. త్వరలో ఉర్దూహాల్ అందరికి అందుబాటులో ఉంటుందని, శుభకార్యాలు సైతం జరుగుతాయన్నారు. రాకాసిపేటలో స్మశాన వాటికను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, గడుగు గంగాధర్, మానాల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్


మోర్తాడ్‌లో పురుగు మందుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి గోవింద్

మోర్తాడ్,జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానకాలం పంటల సాగుకు రైతులకు సరిపడేంత యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ అన్నారు. శనివారం మండలంలోని మోర్తాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని తిమ్మాపూర్, మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్, ఎరువుల గోదాంలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవస రానికి సరిపడాయూరియా అందిస్తామనిరైతులు ఎవరుఅవసరానికి మించి యూరియా తీసుకొని కృత్రిమ కొరత సృష్టించవద్దని అన్నారు. రెండు మూడు రోజుల నుంచి అధిక వర్షాలు పడుతున్నాయని రైతులె వరు ఎరువులు, పురుగుమందులు చల్లడం కాగా, పిచికారి చేయవద్దని రైతులను కోరారు.ఆయన వెంట భీమ్‌గల్ ఇంచార్జి ఏడీఏ సాయికృష్ణ, మండల వ్యవసాయాధికారి హరికుమార్, సొసైటీ సీఈవో కాశీరాం ఉన్నారు.

డొంకేశ్వర్: రైతులెవరు ఆందోళన చెంద వద్దని మండలంలోని సరిపడా యూరియా అందుబాటులో ఉందని డొంకే శ్వర్ మండల వ్యవసాయ అధికారి మదుసుదన్ అన్నారు. డొంకేశ్వర్ , సిర్పూర్, నూత్‌పల్లి సొసైతీ గోదామును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు స్టాక్ రిజిష్టర్ లను ఆయన పరిశీలిం చారు. మండలంలోని సొసైటీ గోదాములలో ఇప్పటి వరకు 20వేల 50 బస్తాల యూరి యా ఉండగా అందులో నుంచి 17,527 బస్తాల యూరియాను రైతులు తీసుకువెళ్లారని ప్రస్తుతం గోదాములో 2522 బస్తాల యూరియా నిల్వ ఉందన్నారు. రైతులు అవసరం ఉన్న మేరకు యూరియాను తీసుకువెళ్లాలని సూచించారు. సీజన్‌కు సరిపడా యూరియాను ఒక్కసారీ తీసుకువెళ్లి కృత్రిమ కొరతను సృష్టించవద్దని అన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాసమందర్ సొసైటీలో ఎరువుల గోదాంలో యూరియా నిలువలను కమ్మర్‌పల్లి మండల వ్యవసాయాధికారిని రమ్యశ్రీ శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ.. రైతులు యూరియా ఎరువుల గురించి ఆందోళన చెందొద్దని, మీకు దగ్గరలోని కమ్మర్‌పల్లి, ఉప్లూర్, హసాకొత్తూర్, కోనాస మందర్, కోనాపూర్ సహకార సంఘాలలో రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉం దని, రైతులు ఇబ్బంది పడకుండా తమ ఆధార్‌కార్డు, పట్టాపాసుపుస్తకం తీసుకుని మీకు దగ్గరలో ఉన్నా సొసైటీలకే వెళ్తే యూరియా ఎరువులు తీసుకునే వేసులుబాటు ఉం టుందని ఆమె తెలిపారు.

బోధన్ డివిజన్‌లో భారీ వర్షం

బోధన్/నవీపేట/కోటగిరి/పోతంగల్/నసురుల్లాబాద్,జూలై26(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు డివిజన్‌లోని మండలాల చెరువులు జలకళను సంతరించుకున్నాయి. బెల్లాల్‌లో వర్షపు నీరు చేరడంతో నిండు కుండలా మారింది. బెల్లాల్ చెరువుతో పాటు పలు చెరువుల్లో అలుగులు పొంగి పొర్లుతున్నాయి. కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా సాలూర మంజీర నదికి వరద నీరు చేరింది. మంజీర నది జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంజీర నదిలో కొద్దిపాటి వర్షపు నీరు పారుతుంది. బోధన్ డివిజన్‌లో రుద్రూర్‌లో 64.2మిల్లి మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. చందూర్‌లో 62.2మిల్లి మీటర్లు, మోస్రాలో 56.2మిల్లి మీటర్లు, కోటగిరిలో 64.6మిల్లి మీటర్లు, వర్నిలో 50.4మిల్లి మీటర్లు, బోధన్‌లో 44.8మిల్లి మీటర్లు, రెంజల్‌లో 32.6మిల్లి మీటర్లు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

నవీపేటలో: నవీపేట మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. గత రెండు రోజులుగా చెదురు ముదురుగా వర్షాలు కురియగా శనివారం భారీ వర్షం కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలువల కింద ఉన్న భూములలో రైతులు వరినాట్లను చేపట్టారు.

పోతంగల్‌లో: పొతంగల్ మండలంలోని మంజీర నది జలకళను సంతరించుకుంది. గత రెండు నెలలుగా ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో మంజీర ఎడారిని తలపించింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మంజీర నదిలో వరద నీరు ప్రవహిస్తుంది. మంజీరలో వరద నీటి ప్రవాహంతో భూగర్భ జలాలు పెంపొందనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మంజీర నదికి ఇరువైపులా సాగు చేసిన పంట పొలాల్లో ఖరీఫ్ సీజన్‌కు డోకా లేకుండా పోయిందని రైతులు పేర్కొంటున్నారు.

కోటగిరిలో: కోటగిరి ఉమ్మడి మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిప్రవహిస్తున్నాయి. పొతంగల్ మండలంలోని కొల్లూర్, దోమలెడ్గి, హున్స సోంపూర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కొల్లూర్, దోమలెడ్గి మధ్య వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిలిగిపోవడంతో తాత్కాలిక రోడ్డు వేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. సుంకిని, బోధన్ రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలు స్తంభించాయి.

నసురుల్లాబాద్‌లో: మండలంలోని అంకోల్, మిర్జాపూర్, మైలారం గ్రామాల ఊర చెరువులు పొంగిపోరులుతున్నాయి.. దీంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల నుండి అలుగులు పారడంతో అన్నదా తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో అధికారులు ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

పాలెంలో విద్యార్థుల ర్యాలీ

మోర్తాడ్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శనివారం పొగాకు వ్యతిరేక దినంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాలెం ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొగాకు వల్ల కలిగే నష్టాలను ఉపాధ్యాయురాలు మమత వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

ప్రజా సంఘాల నాయకుల అరెస్టు అప్రజాస్వామ్యం

మోర్తాడ్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంఘాలకు చెందిన పలువురు వామపక్ష నాయకులను మోర్తాడ్ పోలీస్‌లు అరెస్టు చేశారు. శనివారం ఉదయం ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ లో జరిగే నూతన చట్టాలపై న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు నిర్వహిం చే సమావేశానికి వెళ్తుండగా అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభా కర్, దేవరాం, సీడీపీ జిల్లా పార్లమెంట్ నాయకులు యాదాగౌడ్, ప్రజా సంఘాల నాయకులు జి. కిషన్, సత్తెమ్మ, పీడీఎస్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, దయాసింగ్‌ల ను పోలీస్‌లు అడ్డుకొని అరెస్టు చేశారు.

ప్రమాదకరంగా ఉన్న కల్వర్టుల పరిశీలన

లింగంపేట, జులై 26 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని పొల్కంపేట- మెదక్ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మూడు కల్వర్టులను శనివారం తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో నరేష్‌లు పరిశీలించారు. వర్షాలకు నీటి ప్రవాహం పెరిగి ఈ కల్వ ర్టులు రాకపోకలకు అంతరాయం కల్పిస్తాయని రోడ్డుపై నుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తుందని నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు పంచాయితీ సిబ్బంది గుర్తించి వెంటనే బారికేడ్‌లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపి వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారి చేశారని వారు తెలిపారు. ఈ రహదారిపై ప్రమాదకరంగా ఉన్న మూడు కల్వర్టులను గుర్తించి పంచాయితీ కార్యదర్శికి ఆదేశాలు జరిచేశామని వారు తెలిపారు.

బోధన్‌లో కార్గిల్ విజయ్ దివస్



బోధన్‌లో కార్గిల్ దివాస్ ర్యాలీ దృశ్యం

బోధన్,జూలై26(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో శనివారం భారతీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో బోధన్‌లో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పిస్తూ కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ దివాస్ యుద్ధంలో పోరాడి మరణించిన భారత సైనికుల త్యాగాలను గౌరవిస్తూ వారి ధైర్య సాహసాలు, దేశభక్తి, భారత ప్రజలు నివాళులు అర్పించే రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు ఏనుగంటి గౌతంగౌడ్, బిల్లా విజయ్, సాగర్ గౌడ్, శివ, కళ్యాణ్, ఆకాష్, అరుణ్, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో: భారత్,పాకిస్తాన్‌ల మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత జవాన్‌లు వీరోచితంగా పోరాడి విజయం సాదించి 26 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కార్గిల్ దివస్‌నుశనివారం కమ్మర్‌పల్లి యువకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని రఘు టిఫిన్ సెంటర్ యాజమాని ఆధ్వర్యంలో కార్గిల్ అమర జవాన్‌లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆర్మీజవాన్‌లను ఘనంగా సన్మానించుకున్నారు. మండలకేంద్రానికి చెందిన ఆర్మీ జవాన్‌లు గోటికస్ సాజన్ సింగ్ (మీజోరం), చింతకుంట నవీన్ (జమ్ము అండ్ కాశ్మీర్) పోల్కం తరుణ్ (లదాక్)లను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిటికెశి రఘు, నల్లగణేష్ గుప్త, బోగ రామస్వామి, జొన్నల భూషన్, రెంజర్ల మహేందర్, ఈ నరేందర్, ధోని, సాగర్, జోగధరి, నాగరాజు, రమనయ్య, ఆమేటి శంకర్, రవి, తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు.

నందిగామ గుట్టపై చిరుత పులి సంచారం

నవీపేట,జూలై26(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిగామ గుట్టపై శనివారం చిరుత పులి సంచరించింది. గత వారం రోజులుగా గ్రామ శివారులో ఉన్న గుట్టపైన చిరుత పులి సంచరిస్తుందని స్థానికులు పేర్కొన్నారు. గురువారం రాత్రి పొలానికి కాపలాగా వెళ్లిన రైతులకు చిరుత పులి కనిపించడంతో వారు భయంతో గ్రామం వైపు పరుగెత్తారు. శనివారం ఉదయం స్థానిక గుట్టపైన ఉన్న బండరాయిపై చిరుత పులి కూర్చుని ఉండగా స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత పులి ఇటీవలనే రెండు పిల్లలను ఈనిందని స్థానికులు పేర్కొన్నారు. వెంటనే సంబంధిత చిరుత పులిని బోనులో బంధించాలని స్థానికులు కోరుతున్నారు.

కళాశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి

భీమ్‌గల్ , జూలై 26 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు రహ్మాన్ శనివారం మున్సిపల్ కమీషనర్ గోపి గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. కళాశాల ఆవరణలో పేరుకుపోయిన నాచువల్ల విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారని అదే విధంగా పిచ్చి మొక్కలు పెరగడం వల్ల పాములు, తేల్లు, విష పురుగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వెంటనే వాటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాస్, రంజిత్ , హర్షిత్, రెహన్, కైఫ్, సుఫెన్, పర్షన్ పాల్గొన్నారు.

కేజీబీవీ, యూఆర్‌ఎస్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలి

మెండోర,జూలై 26 (ఆంధ్రజ్యోతి):కేజీబీవీయూఆర్‌ఎస్ సిబ్బందికిస్పౌజ్, మ్యూచివ్ బదిలీలకు అనుమతితో పాటు ఖాళీల్లో సాధారణ బదిలీలకు కూడా అవకాశం ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లాఅధ్యక్షుడు రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నూతనంగా మంజు రైనఖాళీగా ఉన్నపోస్టుల్లో సాధారణ బదిలీ అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీఎన్‌ఆర్‌కెఎస్ చలో సిద్దిపేట వాల్‌పోస్టర్ల విడుదల

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెంకటాపూర్ భ్రమంలో భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో సిద్దిపేట వాల్‌పోస్టర్లను శనివారం ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఎస్‌ఆర్‌కుఎస్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రన్న పిలుపు మేరకు ఈ నెల 28న ఛలో సిద్దిపేట కార్యక్రమాన్ని తలపెట్టామని, ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని, కార్మికుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మి కుల హక్కుల కోసం తెలంగాన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ ఏకమై కలిసి కట్టుగా చలో సిద్దిపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బాల్‌రాజు, కార్మికులు భాను, సంపత్, గంగారాం, శ్రీను, గంగరాజు, ప్రభాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన నాయకులు


మొక్కలు నాటుతున్న నాయకులు

ఆర్మూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రేగుల సత్యనారాయణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు దొండి రమణ, బొజన్న, నారాయణరెడ్డి, నాయకులు పండిత్ పవన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషర్

ఆర్మూర్‌టౌన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలుసీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపాల్ రాజు తెలిపారు. మున్సిపాల్ పరిధిలోని 18, 33 వార్డులలో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు.వీధి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ మూర్థమౌళి, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్,వార్డు ఆఫీసర్లు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్లను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలి

బోధన్,జూలై26(ఆంధ్రజ్యోతి):బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 27సీట్లు, బైపీసీ గ్రూప్‌లో ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ హిమబిందు తెలిపారు. అర్హత గల విద్యార్థినులు 28వ తేది లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సంప్రదించాలన్నారు.

కొటార్మూర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

ఆర్మూర్,జూలై 26(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి కొటార్మూర్‌లోని 5వ వార్డులో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరైన వారు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు మొదటి విడతగా మంజూరైనా లక్ష రూపాయలను వారి ఖాతాలో జమ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, నాయకులు పండిత్ పవన్, షేక్ మున్నా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలి

● వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ

రెంజల్,జూలై26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్‌లను పెంచి నూతన పింఛన్‌లను మంజూరు చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలో చేయూత పింఛన్‌దారుల మహాగర్జన సన్నాహక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్‌దారులందరు వారి హక్కుల కోసం కదం తొక్కి ఆగస్టు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే పింఛన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కంటేశ్వర్ బీరప్ప, ఉపాధ్యక్షులు షేక్ కలీం, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి లస్సింగారి భూమయ్య, పోశెట్టి, కిన్నెర మోహన్, గంగాధర్, హన్మాండ్లు, భూమవ్వ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ ప్రభుత్వ పాఠశాల పీఎంసీ పథకానికి ఎంపిక

ముప్కాల్ , జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంసీ) పథకానికి ఎంపికైనట్లు బాల్కొండ ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. శనివారం మారుతున్న కాలనీకి అనుకూలంగా ప్రతీ విద్యార్థికి అవసరమయ్యే సాంకేతిక పరిశోధన కేంద్రాలుగా ఈ పథకం ద్వారా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం కింద కంప్యూటర్ విద్యతో పాటు సాంకేతిక విద్యను అందించే ఉద్దేశ్యంతో విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో డిజిటల్ తరగతులు, ల్యాబరేటీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. పైలెట్ ప్రాజెక్టు కింద మొదటి విడతలో పది పాఠశాలలో ఎంపిక కాగా అందులో బాల్కొండ పాఠశాల ఉండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



వాగులో చిక్కుకున్న దృశ్యం

వాగు ఒడ్డున చిక్కుక్కున్న 30 మంది రైతులు

● మూడు గంటల పాటు నిరీక్షణ

గాంధారి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో కురుస్తున్న వర్షాలకు పోతంగల్ కుర్దు, నాగ్లూర్ శివారులోని కాటేవాడి తండా రైతులు సుమారు 30మంది వరినాట్లు వేయడానికి శనివారం ఉదయం వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో తండాకు వెళ్లే ప్రాంతంలో కాటేవాడి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. చేసేదేమి లేక మూడు గంలపాటు అవతలి ఒడ్డున నిరీక్షించి వరద తగ్గుముఖం పట్టాక ఒకఠి సాయంతో మరోకరు గుంపుగా దాటారు. రోడ్డు మరమత్తుల పనులు సగంలో నిలిపివేశారని, వంతెన నిర్మిస్తే ఇబ్బందులు ఉండవని తాండా వాసులు వాపోయారు. వరినాట్లు వేయడానికి వెళ్లిన వారు ఒకరినొకరు తోడుగా పట్టుకుని వాగుదాటి ఒడ్డున చేరారు. అయితే రోడ్డు మరమత్తులు పూర్తికాకపోవడమే దీనికి ప్రదాన కారణమని తాండావాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని కోరారు.

భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు



భారీ వర్షాలకు పొంగి పొరుతున్న సోమారం బతుకమ్మ వాగు

తాడ్వాయి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రభుత్వం గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గ్రామ అధికారులు అప్రమత్తం చేశారు. అధికారులు వాగులు, వంకలను ఎప్పటికప్పుడు సందర్శిస్తున్నారు. అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు.

నగరంలో వర్షం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కొద్దిసేపు చిరు జల్లులు, మరికొద్దిసేపు వర్షం ఆగిపోవడంతో నగర ప్రజలు ఇళ్లలోంచి బయటకు రాలేకపోయారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం తిరిగివస్తున్న సమయంలో వర్షం కురవడంతో ఇబ్బందులు పడ్డారు. పనిఉంటే తప్ప ప్రజలు ఇళ్లలోంచి బయటకు రాలేదు. బయటకు వస్తే తప్పని సరిగా గొడుగు, రెయిన్‌కోట్‌లు వేసుకొని బయటకు వచ్చారు.

● ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్







ఫొటో న్యూస్

నగరంలో కురిసిన వర్షానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు











కోట్లు వెచ్చించారు.. వృథాగా వదిలేశారు!

● వృద్ధిలోకి రాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్

సుభాష్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోడ్లమీద వ్యాపారాలు చేయకుండా ఉండాలని ఉద్దేశ్యంతో ఆర్‌అండ్ సహకారంతో అహ్మదీబజార్, ఖలీల్‌వాడిలోని పాత ఆర్‌డీవో కార్యాలయంలో అత్యాధునికంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లను గత ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అహ్మదీబజార్‌లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ 2018 సంవత్సరంలో మొదలు పెట్టారు. దాదాపు మార్కెట్ నిర్మాణం పూర్తయింది. చిన్నపాటి పనులు చేస్తే మార్కెట్‌ను అందుబాటులోకి తేవచ్చు. అహ్మదీబజార్ మార్కెట్ ఎప్పుడూ రద్దీగా ఉండే మార్కెట్. రద్దీని తగ్గించేందుకు అప్పటి ప్రభుత్వం బోధన్ బస్టాండ్ పక్కనగల ఖాళీ స్థలంలో అధునాతన హంగులతో మార్కెట్‌ను నిర్మించారు. సుమారు 9కోట్లకు పైగా వెచ్చించి మార్కెట్‌ను పూర్తి చేశారు. కొన్ని రాజకీయ కారణాల వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. మార్కెట్‌పై కొందరు కోర్టులో కేసులు వేశారు. దీంతో మార్కెట్ ప్రారంభోత్సవం ఇప్పట్లో అయ్యేలా కనిపించడం లేదు. అహ్మదీమార్కెట్ పూర్తి అవుతున్న సమయంలోనే నగరంలోని ఖలీల్‌వాడిలో పాత ఆర్డీవో కార్యాలయాన్ని కూల్చివేసి అప్పటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి పూనుకుంది. 2021లో ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ త్వరగానే పనులు పూర్తి చేశారు. కొద్దిపనులు ఉండగానే బిల్లులు మంజూరు కాకపోవడంతో చివరిదశలో అలాగే ఉండిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌లో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. మార్కెట్‌ను పట్టించుకునేవారు కరువయ్యారు. సుమారు 7కోట్లకు పైగా వెచ్చించి మార్కెట్‌ను నిర్మించి చివరి దశ లో వదిలేశారు. రెండు మార్కెట్‌లు చిన్నపాటి పనులు చేస్తే అందుబాటులోకి వస్తాయి. మార్కెట్‌లు వృధాగా పడి ఉండటంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. రాత్రి సమయంలో మందుబాబులు మార్కెట్‌ని బార్‌లాగా మారుస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వీటిపై దృష్టిపెట్టి మార్కెట్‌లను అందుబాటులోకి తేవాలని నగర ప్రజలు కోరుతున్నారు.



ఆర్డీవో కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్



నిర్మాణం పూర్తయిన అహ్మదీబజార్ మార్కెట్

త్వరలో మార్కెట్‌లను అందుబాటులోకి తెస్తాం..

దిలీప్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్, నిజామాబాద్



నగరంలోని అహ్మదీబజార్ మార్కెట్, ఖలీల్‌వాడీలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దాదాపుగా చివరి దశలో ఉన్నాయి. అహ్మదీబజార్ మార్కెట్‌లో కొన్ని సమస్యల వల్ల ఆలస్యం అవుతుంది. త్వరలో సమస్యను పరిష్కరించి మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తాం. ఖలీల్‌వాడీలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు ప్రభుత్వ నిధులు రాగానే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం.

హమ్మయ్యా.. గుంతలు పూడ్చారు!



ధర్పల్లి- గుంతలు పూడ్చకముందు రోడ్డు

ధర్పల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ధర్పల్లి మండల కేంద్రంలోగల తెలంగాణ తల్లి విగ్రహం నుంచి పెద్దమ్మ ఆలయం వరకు గల ఆర్ అండ్‌బీ రోడ్డు గుంతలమయంగా మారింది. వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులతో పాటు ప్రమాదాలు సంభవించాయి. గుంతల్లో నీరు నిండటంతో వాహనదారులకు గుంతలు తెలియకపోవడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. స్పందించిన అధికార బృందం, తహసీల్దార్ శాంత, ఎంపీడీవో, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ సిబ్బంది, పోలీసులు స్పందించి గుంతలమయంగా ఉన్న రోడ్డును పూడ్చారు. యుద్ధప్రాతిపధికన చేసిన తాత్కాలిక మరమ్మతుల వల్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులకు గుంతలమయంగా ఉన్న రోడ్డు కాస్త పూడ్చడంతో అధికారులను అభినందించారు.

నాలుగు లైన్ల జాతీయ రహదారిపై మొక్కలు కరువు



నాలుగు లైన్ల జాతీయ రహదారిపై మొక్కలు లేని దృశ్యం

జుక్కల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని కల్లాలి చౌరస్తా వద్ద జాతీయ రహదారి డివైడర్‌పై మొక్కలు లేవు. సంబంధిత కాంట్రాక్టర్ ఫోర్ వే జాతీయ రహదారిపై మొక్కలు నా టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మొ క్కలు నాటడానికి నిధులు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని మేధావులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో వ చ్చే జాతీయ రహదారులకు అనేక నిధులు కేటాయిస్తున్నారు. సంబంధిత అధికారులు నిఘా లేకపోవడంతో కాంట్రాక్టర్లు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మొక్కలు నాటకుండా డబ్బులు డ్రా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అ క్కడక్కడ నాటిన మొక్కల మధ్యల పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండడంతో సదరు కాంట్రాక్టర్ పిచ్చి గడ్డిని తొలగించకపోవడంతో పూల మొక్క లు పెరగడం లేదు. నాలుగు లైన్ల జాతీయ ర హదారి డివైడర్‌పై చాలా రకాల పూల మొక్క లు నాటాలని నిబంధన ఉంది. ఈ నిబంధనలు అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోకుండా జం క్షన్ల వద్ద మొక్కలు లేకపోవడంతో అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేదా అని మండల ప్రజలు ఆలోచిస్తున్నారు. అదేవిధంగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మినీ బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు బాత్రూంలో శుభ్రంగా లేకపోవడంతో దుర్వాసన వస్తుందని ప్రయాణికులు పే ర్కొన్నారు. నేషనల్ హైవేపై కాంట్రాక్టర్ ట్యాంకర్‌తో వాటర్ నింపాలి, మరుగుదొడ్లు, బాత్రూం లో ప్రతీ రోజు శుభ్రం చేయాలి. ఈ నిబంధనలు పట్టించుకోకుండా సదరు కాంట్రాక్టర్ వారానికి ఒకసారి నామమాత్రంగా మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. జాతీయ రహదారిపై ఉన్నత అధికారులు నిఘా పెట్టి మొక్కలు నాటి మంచి ప్రకృతిని ఇవ్వాలని ప్ర యాణికులు కోరుతున్నారు.

రుద్రూర్-బొప్పాపూర్‌కు రాకపోకలు నిలిపివేత



బొప్పాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో లెవెల్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న తహసీల్దార్



రుద్రూర్-బొప్పాపూర్ గ్రామానికి వెళ్లే రహదారిపై భారికేడ్లు మూసివేసిన దృశ్యం

రుద్రూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి వెళ్లే గుండ్ల వాగు వర్షపు నీటితో నిండిపోయి లోలెవెల్ బ్రిడ్జిపై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గుండ్ల వాగు లోలెవెల్ బ్రిడ్జిని శనివారం తహసీల్దార్ తారాబాయి, ఎస్ఐ సాయన్న సందర్శించారు. కురుస్తున్న వర్షానికి లోలెవెల్ బ్రిడ్జిపై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో రుద్రూర్-బొప్పాపూర్ గ్రామానికి వెళ్లే రహదారిపై భారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. బ్రిడ్జిపై నుండి నీరు ప్రవహించడంతో ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగించవద్దని వేరే మార్గం గుండా వెళ్లాలని సూచించారు. అలాగే కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని, చేపల వేటకు వెళ్లరాదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న లింగంపేట పెద్దవాగు

ఉధృతంగా పారుతున్న లింగంపేట పెద్దవాగు

● ఆనందంలో రైతులు



కాసుల కత్త వద్ద పెద్దవాగు

లింగంపేట, జులై 26 (ఆంధ్రజ్యోతి) : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లింగంపేట పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మంచిప్ప, గాంధారిలతో పాటు లింగంపేట మండలంలో గత మూడు రోజులుగా వర్షాలు పడుతుండడంతో శనివారం పెద్దవాగు ప్రవాహం ఒక్కసారిగా పెరిగి ఉధృతంగా ప్రవహిస్తుంది. పెద్దవాగు తో అనుసందానంగా ఉన్న పాముల వాగు సైతం పొంగి పారుతుంది. లింగంపేట ప్రజల వరప్రదాయిని పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో గత నెల రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దవాగు కాసుల కత్త వద్ద బ్రిడ్జీకి అనుకుని ఉధృతంగా ప్రవహిస్తుంది. గత సంవత్సరం ప్రవాహ ఉధృతికి బ్రిడ్జీ పక్కన రోడ్డు పూర్తిగా దెబ్బతిని నెల రోజులపాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఇలాగే వర్షాలు కురుస్తే నీటి ప్రవాహం పెరిగి కాసుల కత్త వద్ద బ్రిడ్జీ ప్రమాదకరంగా మారుతుందని ఆయా గ్రామల ప్రజలు అంటున్నారు. పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తూ పోచారం ప్రజెక్టులోకి చేరుతుంది. దీంతో పోచారం ప్రాజెక్టు నిండుకుంటుందని రైతులు అంటున్నారు. పెద్ద వాగు ప్రవాహంలో పెద్ద పెద్ద చెట్లు, మొద్దులు కొట్టుకు వస్తున్నాయి. ప్రవాహన్ని చూసేందుకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తరలి వచ్చారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండంలోని చెరువులు కుం టలలోకి నీరు వచ్చి చేరుతుందని రైతులు అంటున్నారు. మండలంలోని పోతాయిపల్లి టేకుల చెరువు అలుగు పారుతుండంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్‌పామ్ రైతులకు అడ్డంకిగా విద్యుత్ తీగలు

- ఏపుగా పెరిగిన ఆయిల్ పామ్ చెట్లు
- విద్యుత్ షిఫ్టింగ్ ఖర్చులు

రైతులే భరించాలంటున్న ట్రాన్స్‌కో అధికారులు



విద్యుత్ తీగలను అనుకుని పెరిగిన ఆయిల్‌పామ్ చెట్లు

ఆర్మూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ ప్రాంతంలో ఆయిల్‌పామ్ పంటను ఎక్కువ మొత్తంలో విస్తీర్ణంలో రైతులు సాగుచేస్తున్నారు. దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని అధికారులు భరోసా ఇస్తుండడంతో సాంప్రదాయ పంటలైన పసుపు, మొక్కజొన్న, వరి, సోయాబీన్ స్థానంలో ఆయిల్ పామ్ పంట సాగుచేస్తున్నారు. ఏపుగా పెరిగిన ఆయిల్ ఫామ్ చెట్లు కొత్త కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. ప్రతీ రైతు వ్యవసాయ క్షేత్రాల నుంచి విద్యుత్ లైన్లు వెళ్తుంటాయి. ఆయిల్‌పామ్ చెట్లు పెద్దగా పెరిగి కొమ్మలు విద్యుత్ వైర్లను ఆనుకొని ఉంటున్నాయి. దీంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీర్ఘకాలిక పంట ద్వారా ఆదాయం పొందాలంటే విద్యుత్ లైన్లను షిఫ్ట చేయాల్సి ఉంటుంది. విద్యుత్ లైన్లను మళ్ళించడానికి అయ్యే ఖర్చును రైతులే భరించాలని ట్రాన్స్‌కో అధికారులు చెప్పడం రైతులకు అదనపు ఖర్చులు భారంగా మారాయి. మూడు, నాలుగేళ్ళుగా కష్టపడి పెంచుకున్న చెట్లను తొలగిస్తే రైతులకు తీరని నష్టం వాటిల్లుతుంది. విద్యుత్ లైన్‌లను షిఫ్ట చేయాలని ట్రాన్స్‌కో అధికారులను రైతులు కోరుతున్నప్పటికి షిఫ్టింగ్ చార్జీలు రైతులే భరించాలని అనడం ఎంతవరకు సమంజసమని రైతులు వాపోతున్నారు.

విద్యుత్ లైన్ షిఫ్టింగు తో రైతులపై భారం ..

ఏపుగా పెరిగిన ఆయిల్‌పాం కొమ్మలు విద్యుత్ లైన్‌లకు తగిలి తరచు సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. తమ ఆయిల్ ఫామ్ చెట్లను కాపాడుకునేందుకు విద్యుత్ లైన్ షిఫ్టింగు ప్రక్రియ రైతులపై భారం పడుతుంది. రైతులే సొంత ఖర్చులతో తమ వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ తీగలను, స్తంభాలను మార్చుకోవాలని సూచిస్తున్న అధికారులు పాత స్తంభాలు, పరికరాలు వాడవద్దని మెలిక పెడుతున్నారు. ఉపయోగపడని విద్యుత్ పరికరాలను తొలగించి తమకు అప్పగించాలని సూచిస్తున్నారు. తమకు ఎలాంటి రుసుం చెల్లించకుండా సంస్థ పర్యావేక్షణలో గుర్తింపు, అనుభవం ఉన్న కాంట్రాక్టర్‌తో రైతులు పూర్తి సొంత ఖర్చుతో లైన్ షిఫ్టింగ్ చేసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యుత్ లైన్ షిఫ్టింగ్ ప్రక్రియాలో వైర్లు, ఇన్సులేటర్లు, కాసారాలు, నట్లు తక్కువ పడితే రైతులే కొనుగోలు చేసి వేసుకోవాలని అంటున్నారు. లైన్ షిఫ్టింగ్ సమయంలో స్తంభాలు విరిగి పోయిన కాసారాలు ఇతర పరికరాలను ట్రాన్స్‌కో కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఇందుకు రవాణ ఖర్చులు కూడా రైతులే భరించాలి. ఆయిల్‌పామ్ పంట సాగు చేయాలని ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పిస్తుండడంతో రైతులు సాగుకు ముందుకు వస్తున్నారు. ఇలాంటి సమయంలో వ్యవసాయ క్షేత్రాల నుంచి విద్యుత్ లైన్‌ల షిఫ్టింగ్‌లను ప్రభుత్వమే భరించాలని రైతులు పేర్కొంటున్నారు.

ఐదువేల ఆరువందల ఎకరాలలో పంట సాగు ..

ఆర్మూర్ ప్రాంతంలో రైతులు వరి, పసుపు, మొక్కజొన్న, సోయా పంటలతో పాటు ఆయిల్ ఫాం పంట సాగువైపు ఆసక్తి చూపుతున్నారు. ఆయిల్ పామ్ సాగునకు తక్కువ నీటి అవసరం కాగా తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలంలో ఎక్కువ ఆదాయం వస్తుండడంతో రైతులు ఆయిల్‌పామ్ పంట సాగుపట్ల మొగ్గు చూపుతున్నారు.

విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి..

రాజారాం, రైతు, నూత్‌పల్లి




ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న వ్యవసాయ క్షేత్రాల నుంచి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి. రైతులు సొంత ఖర్చులతో షిఫ్టింగ్ చేయాలని అనడం సరి కాదు. రైతులపై భారం అధిక మవుతుంది. ఈ విషయంలో వ్యవసాయశాఖ మంత్రి, ట్రాన్స్‌కో అధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

భిక్కనూరు బీసీ హాస్టల్‌లో నో అడ్మిషన్స్

- హాస్టల్‌లో 20 నుంచి 130 కి పెరిగిన విద్యార్థులు
- ప్రతిరోజూ యోగా, క్రీడలు, ప్రత్యేక తరగతులు
- రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్న హాస్టల్ క్రీడాకారులు



భిక్కనూరు బీసీ హాస్టల్



నో అడ్మిషన్స్ బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

భిక్కనూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న కామారెడ్డి జిల్లా భిక్కనూరు బీసీ హాస్టల్‌కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భలే డిమాండ్ నెలకొంది. 2020 వరకు కనీసం 30మంది విద్యార్థులు కూడా లేని ఈ హాస్టల్‌లో ప్రస్తుతం 130 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ హాస్టల్‌లో సీటు కావాలంటే ప్రస్తుతం దొరకని పరిస్థితి ఉండగా ఇప్పటికే హౌజ్ ఫుల్ బోర్డును ఏర్పాటు చేశారు. కామారెడ్డిలో 26బీసీ హాస్టల్‌లు ఉన్నాయి. అయిన ఈ హాస్టల్‌లో చేరడానికే విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న పరిస్థితి ఉంది. ఈ హాస్టల్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి విద్యార్థులు ఇక్కడ ఆశ్రయం పొందుతూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, లింగంపేట్, దోమకొండ, భిక్కనూరు, జుక్కల్, కామారెడ్డి, బిచ్కుందతో పాటుగా నిజామాబాద్ పట్టణంతో పాటుగా ఆయాగ్రామాల నుంచి విద్యార్థులు ఉన్నారు. ఈ హాస్టల్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సా రించడం, ప్రతిరోజూ క్రీడలు, యోగా చేయడంతో పాటుగా ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు వారి పుట్టినరోజులు జరపడం, గణపతి నవ రాత్రులు, రాఖీ పండుగ, ఉగాది, ఇలా పండుగలు నిర్వహించడం, ప్రత్యేక రోజుల్లో సంస్కృతికి కార్యక్రమాలు నిర్వహించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఈ హాస్టల్ పట్ల ఆసక్తి చూసుతున్నట్లు తెలుస్తోంది. ఈ హాస్టల్‌లో సీటు కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ పలువురు విద్యార్థులు ప్రదక్షలు చేస్తుండగా, మరికొంతమంది హాస్టల్ అధికారిణికి ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం.

హౌజ్‌ఫుల్

భిక్కనూరు బీసీ హాస్టల్‌లో 20 20కి ముందు కేవలం 30మందిలోపే విద్యార్థులు ఉండగా ఈ హాస్టల్‌లో చేరడానికి అధికారులు తీవ్రంగా కృషిచేసేవారు. కానీ ప్రస్తుతం ఈ హాస్టల్‌లో సీటు దొరకని పరిస్థితి ఉంది. హాస్టల్‌లో 130 మంది విద్యార్థులతో హౌజ్‌ఫుల్ కాగా హాస్టల్ లో హౌజ్‌ఫుల్ బోర్డును ఏర్పాటు చేశారు. దీనిలో సీటు కోసం ఉమ్మడి జిల్లాలోని బీసీ విద్యార్థులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితి ఉంది. 130 సీట్లు ఉన్న ఈ హాస్టల్‌కు 150వరకు ధరఖాస్తులు వచ్చాయంటేనే అర్థమవుతుంది ఈ హాస్టల్‌కు ఉన్న డిమాండ్.

ప్రతిరోజూ యోగా, క్రీడలు, ప్రత్యేక తరగతులు..

హాస్టల్‌లో ప్రతిరోజూ ఉదయం 6:30 గంటల నుంచి 7:15 వరకు యోగా తరగతులు, టిఫిన్ అనంతరం కచ్చితంగా గంట పాటు స్టడీ అవర్ నిర్వహిస్తున్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌డీవో సాయాగౌడ్

ముఖ గుర్తింపుతోనే చేయూత పింఛన్లు

సుభాష్‌నగర్, జూలై26 (ఆంధ్రజ్యోతి): ముఖ గుర్తింపు ద్వారానే చేయూత పింఛన్లను పంపిణీ చేస్తామని డీఆర్‌డీవో సాయాగౌడ్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని జడ్పీ కార్యాలయ ఆవరణ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం టీజీఆన్‌లైన్ ద్వారా అభివృద్ధి చేసిన ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారికి, ఇతర ప్రదేశాల్లో ఉన్నవారికి ఇవ్వడానికి వీలు కాదని వివరించారు. కేవలం కాళ్లు, చేతులు లేనివారికి మాత్రమే పంచాయతీ సెక్రెటరీ ద్వారా పంపిణీ చేస్తామన్నారు. ఇందుకోసం జూలై చివరి వరకు రాష్ట్రస్థాయి నుంచి కొత్త మొబైల్ ఫోన్‌లు బీపీఎంలకు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్‌రావు, అడిషనల్ డీపీవో మధుసూదన్, డిచ్‌పల్లి ఎంపీడీవో రాజ్‌వీర్, టీజీఆన్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్, ఏపీఎం ఉమాకిరణ్, టీపీవో రమేష్, అడ్మిన్ అసిస్టెంట్ రాజు,గ్రామ పంచాయతీల సెక్రెటరీలు, మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలి

సుభాష్‌నగర్, జూలై26 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు పెండింగ్ బిల్లుల విషయంలో ఆలస్యం జరుగుతోందని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ అన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల టీఎన్‌జీవోస్ కేంద్ర కార్యాలయంలో ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన ప్రకారం త్వరితగతిన ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు భవిష్యత్తు కార్యచరణకు జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి నేతికుంట శేఖర్, సహ అధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, టీఎన్‌జీవోస్ ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ పాల్గొన్నారు.

దూర ప్రయాణాలకు చార్జీల తగ్గింపు: ఆర్‌ఎం

సుభాష్‌నగర్, జూలై26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-విజయవాడ ప్రయాణ చార్జీలలో భారీ తగ్గింపు ఇస్తున్నట్లు నిజామాబాద్ రీజియన్ అధికారి జ్యోత్స్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ - బెంగళూరు మార్గంలో ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ సీటర్ బస్సుల ప్రాథమిక చార్జీలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్ లగ్జరీల ప్రాథమిక చార్జీలపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. హైదారాబాద్ - విజయవాడ మార్గంలో గరుడప్లస్ బేసిక్ చార్జీపై 30శాతం తగ్గింపు, రాజధాని సేవలపై 16శాతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. సూపర్ లగ్జరీ నాన్‌ఏసీ బస్సులకు 20శాతం తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని
సమస్యలను పరిష్కరించాలి: టీజీవీపీ

సుభాష్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని దుబ్బ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ పాఠశాలను శనివారం ఆయన సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. 400 మంది విద్యార్థులకు కేవలం 4 మూత్రవిసర్జన శాలలు ఉన్నాయని అన్నారు. మధ్యాహ్న భోజనం అధ్వానంగా ఉందని, బయటి వ్యక్తులు పాఠశాలలో సిగరెట్లు, మద్యం తాగుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పాఠశాల ఆవరణలో నిలువ ఉన్న వర్షపు నీటిలో ఫుట్‌బాల్ ఆడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అఖిల్, సుజిత్, ధర్మేందర్, మహేష్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రసాదాల విక్రయ దుకాణానికి వేలం

నిజామాబాద్ కల్చరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జెండా బాలాజీ ఆలయ ప్రసాదాల టెండర్‌ను ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ఆగస్టు 24 మొదలుకొని సెప్టెంబర్ 7 వరకు జరిగే జాతర ఉత్సవాల్లో లడ్డు, పులిహోర ప్రసాదాలను అమ్మడానికి వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 30 డిసెంబరు 2025 నాడు ఆలయంలో జరిగే విశేషపూజల రోజున ప్రసాదాలు అమ్మకాలకు టెండర్ ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వేలం పాటలో దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల పర్యవేక్షణలో నియమాలకు లోబడిటెండర్ ఉంటుందని తెలిపారు. టెండర్‌లో పాల్గొనేవారు జూలై 29న ఉదయం 10గంటలలోపు డబ్బులను డిపాజిట్ చేసి పాల్గొనవచ్చని సూచించారు.

శిక్షణ తరగతులకు తరలిన జాగృతి నాయకులు

సుభాష్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ తరగతులకు జిల్లా నాయకులు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణకు వెళ్లినవారిలో నరాల సుధాకర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, అవంతిరావు, డాక్టర్ పులిజైపాల్, రెహన్ అహ్మద్, ఘనపురం దేవేందర్, పంచరెడ్డి మురళి పాల్గొన్నారు.

రావుట్లలో కృష్ణాష్టమి వేడుకలు

సిరికొండ, జూలై26 (ఆంధ్రజ్యోతి): మండలం రావుట్ల గ్రామంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల కంటే ముందస్తుగానే ప్రతీ ఏడాది రావుట్లలో కృష్ణాష్టమీ వేడుకలను జరుపుకున్నారు.

వేధింపులకు గురైతే షీ టీమ్‌ను సంప్రదించాలి

సుభాష్‌నగర్, జూలై26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు వేధింపులకు గురైతే షీ టీమ్‌ను సంప్రదించాలని ఎస్సై స్రవంతి అన్నారు. జిల్లా కేంద్రంలోని విజయ్ హైస్కూల్‌లో శనివారం షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఇంటా బయట ముఖ్యంగా ప్రయాణాల్లో బాలికలు ఎదుర్కొనే సమస్యలను, వాటికి పరిష్కార మార్గాలను అతిగా ఫోన్ వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాలికలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే మొదట తల్లిదండ్రులకు లేదా గురువులకు తెలియజేయాలన్నారు. వారి సహాయంతో షీ టీమ్‌ను ఆశ్రయిస్తే వెంటనే వారి సమస్యలకు పరిష్కార మార్గాన్ని సూచిస్తామన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ సిబ్బంది

బీసీ రిజర్వేషన్‌ను అడ్డుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

● ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, జూలై26 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్‌ను అడ్డుకునేందుకు కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు పన్నుతున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మండిపడ్డారు. శనివారం మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆమోదించి పార్లమెంట్‌కు పంపిందని, అయితే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బిల్లు ఆమోదం కాకుండా చూస్తున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక కేసీఆర్, కేటీఆర్‌లు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. అభివృద్ధి పేరుతో కేసీఆర్ లక్షల కోట్లు అప్పు చేశాడని మండిపడ్డారు. అనంతరం మండలంలోని బాడ్సి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాంను ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలందరూ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, గోర్కంటి లింగన్న, మోహన్‌రెడ్డి, యాదగిరి, కిరణ్‌రావు, ప్రసాద్, నాయకులు ముప్పగంగారెడ్డి, శేఖర్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరి, లింగన్న, తదితరులు ఉన్నారు.


రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే


గోదాం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


ఎమ్మెల్సీని సన్మానిస్తున్న డీఈవో

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్సీ

సుభాష్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డీఈవో అశోక్‌ను ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో శనివారం కలిసి పలు సమస్యలపై చర్చించారు. జిల్లాలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, పాఠశాలలో వర్క్ అడ్జెస్ట్‌మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. కాంప్లెక్స్ మీటింగ్‌ను 30న జరిపేలా చూడాలని డీఈవోను కోరారు. డీఈవోను కలిసిన వారిలో మా జీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరు మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోనె కిషన్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

గురుకుల పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

డిచ్‌పల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం(బీ)లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా బాలికల గురుకులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న విషయం గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పక్షం రోజులకోసారి విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు చేసి చికిత్సలు అందేల చూడాలని ఆదేశించారు. నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ మాధవి లతకు సూచించారు. ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీచేశారు. కేంద్రంలోని చిన్నారుల హాజరుపట్టిక, అందిస్తున్న పౌష్టికాహారం నేర్పిస్తున్న ఆటపాటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను మనఊరు, మనబడి కింద పనులు పాక్షికంగా చేపట్టి అర్ధతరంగా ఉండటంతో చూసిన కలెక్టర్ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

హనుమాన్ ఆలయాల్లో శ్రావణమాస పూజలు

నిజామాబాద్ కల్చరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసాన్ని పురస్కరించుకొని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆంజనేయ స్వామికి వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో అభిషేకం నిర్వహించి ఆకు, వడ పూజలు చేశారు. హనుమాన్‌ఆలయాల్లో మన్యసూక్తంతో సింధూరం సమర్పించారు. జిల్లా కేంద్రంలోని సారంగపూర్ హనుమాన్‌దేవాలయంలో ఆలయఅర్చకులు శశి మహారాజ్ హనుమంతునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఫిట్‌పర్సన్ వేణు, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గోల్ హనుమాన్ దేవాలయంలో సాయంత్రం భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజు ఆచార్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సత్యసాయి సేవాసమితి భక్తులు

నిజామాబాద్ కల్చరల్, జూలై26 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం యువ విభాగ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో వివిధ రకాల 27 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కన్వీనర్ భాస్కర్ మాట్లాడుతూ శతజయంతి వేడుకల్లో భాగంగా సంవత్సరం పొడవున సత్యసాయి సేవాసమితి పుట్టపర్తి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంతోష్, మాదాని చంద్రకాంత్, రాజ్‌గోపాల్, రాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

'పోరాట ఫలితమే వర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు'

డిచ్‌పల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థిసంఘాల పోరాట ఫలితంగానే తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, సహాయ కార్యదర్శి ప్రిన్స్‌లు తెలిపారు. శనివారం వారు వర్సిటీలో మాట్లాడుతూ బాలికల హాస్టల్ భవనం సరిపోవడం లేదని, నూతన భవనం నిర్మించాలని డిమాండ్ ఉన్న కోర్సులు వర్సిటీకి తేవాలని డిమాండ్ చేశారు. కొత్త భవనాలు, ఆడిటోరియం, స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాకేష్, గౌతమ్, రాజేందర్, రాము, పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధవీరులకు నివాళి

సుభాష్‌నగర్, జూలై26 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమరజవాన్ల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో గల కార్గిల్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో దేశభక్తి సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ్‌దివాస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు. కార్గిల్‌లో జరిగిన భీకర యుద్ధంలో 527మంది వీరుల ప్రాణత్యాగం వృథా పోలేదని అన్నారు. వారి తెగువను ఆదర్శంగా తీసుకొని ఆపరేషన్ సిందూర్‌ను పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికే కాకుండా భారత్‌వైపు చూడాలన్న శత్రు దేశాలన్నింటికీ హెచ్చరికను జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్‌లను తలుచుకుంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు న్యాలంరాజు ఉన్నారు.


కార్గిల్‌స్థూపానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

తీజోత్సవం..

(5వ పేజీ తరువాయి)

పండుగను జరుపుకొంటారు.

అంకురార్పణే ప్రధానం..

తొమ్మిది రోజుల పాటు నిర్వహించే తీజ్ పండుగను దాటుడు పండగా (సీత్లా భవాని పండగా)తో గిరిజనులు అంకురార్పణ చేస్తారు. తండాల్లోని పెళ్లి కాని యువతులు వారి సోదరుల సహకారంతో అడవికి వెళ్లి పుట్టమన్నును సేకరిస్తారు. వెదురు, దుసేరు తీగలతో అల్లిన బుట్టల్లో సేకరించిన పుట్టమట్టిని పోసి గోధుమ గింజలను వేస్తారు. ఈవిధంగా తండాల్లోని ప్రతీ యువతి తయారు చేసిన బుట్టలు తండా పెద్ద ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మంచెపై పెడుతారు. గోధుమ గింజలతో పాటు నవధాన్యాలు ఉన్న వెదురు బుట్టలకు 9రోజుల పాటు యువతులు నీళ్లు పోసి పెంచి పోషిస్తారు. ఈ బుట్టలో పెరిగిన నవధాన్యాలలో ఏ విత్తనం బతంగా పెరిగిందో పరీక్షించి అదే పంటను సాగుచేయాలని పూర్వం తండా పెద్దలు నిర్ణయించేవారు. అవగాహన లేకుండా పంటను వేసి నష్టపోకుండా ఉండేందుకు ఈ పండగా రూపంలో గోధుమ మొలకలను పెంచుతారు.

కోలాహలంగా నిమజ్జనం

ఎప్పుడైన బుధవారం రోజున తీజ్ పండుగ ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న పచ్చటి గోధుమ నారు బుట్టలను చివరిరోజు పందిరిపై నుంచి కిందకు దించుతారు. తండా కూడలిలో బతుకమ్మ మాదిరిగా పెట్టి డప్పుల చప్పుళ్లతో గిరిజన సంప్రదాయ నృత్యాలు చేస్తారు. తీజ్ నండగలో చివరి వేడుకను ప్రధాన ఘట్టంగా భావిస్తారు. నారు బుట్టలను సమీప వాగుల్లో,చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. సోదరులు పెళ్లి కాని యువతుల కాళ్లు కడిగి వెంట తెచ్చుకున్న ఆకుకూరలు, రొట్టెలు ఆహారంగా తీసుకుని ఇళ్లల్లోకి చేరుకుంటారు.

తీజ్ ఎలా పుట్టింది..

నేపాల్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో మహిళలు ప్రధానంగా తీజ్‌ను జరుపుకొంటారు. వర్షాకాలం రాకను గుర్తు చేసుకుంటూ పార్వతిదేవి ,శివుడి ఐక్యతను గౌరవించే ఆనందకరమైన సందర్భంలో జరుపుకునే అతిపెద్ద పండుగ తీజ్ పండుగ అని పూర్వీకులు చెబుతున్నారు.

తీజ్ పండుగ ఉద్దేశ్యం..

మహిళలు ఉపవాస దీక్షలు ఆటపాటలతో ప్రత్యేకంగా జరుపుకొనే పండుగ తీజ్. వివాహిత మహిళలు తన భర్త క్షేమంగా ఉండి నిండు నూరేళ్లు జీవించాలని ప్రార్థించగా, పెళ్లికాని యువతులు మంచి భర్త దొరకాలని ప్రార్థిస్తారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలనే ఉద్దేశ్యంతో తీజ్ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

బంజారుల పెద్ద పండుగ తీజ్

● ఉదయ్, మేగ్యానాయక్ తండా

లంబాడి జాతులకు అతిపెద్ద పండుగ తీజ్. గ్రామ ప్రజలంతా క్షేమంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో పచ్చగా ఉండాలని వర్షాకాలంలో తీజ్ పండుగ జరుపుకుంటాం. తెలంగాణ వ్యాప్తంగా ఒకే రోజున తీజ్ పండుగ జరుపుకోవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి.

కొన్నేళ్ల నుంచి జరుపుకుంటున్నాం

● గోపాల్, మేగ్యానాయక్ తండా

తీజ్ పండుగ కొన్నేళ్ల నుంచి జరుపుకుంటున్నాం. పెళ్లికాని యువతకులకు ప్రత్యేక పండుగ. 9 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి మొలకెత్తిన పచ్చటి నారుకు పూజలు చేస్తూ జరుపుకునే ఏకైక పండుగ తీజ్. బతుకమ్మ పండుగ లాగే వేడుకలకు ఉంటాయి. పండుగతో ఐక్యత పెరుగుతుంది.

ఆగస్టు 3న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

సుభాష్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ (లోయర్ గ్రేడ్) థియరీ పరీక్షలు ఆగస్టు 3న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లు బీఎస్ఈ. తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి పొందాలని పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఎడ్యుకేషనల్ సైకాలజీ అండ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ పరీక్ష, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ (జనరల్), మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ (స్పెషల్) పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కురిసిన వాన.. మురిసిన అన్నదాత

(5వ పేజీ తరువాయి)

కురుస్తున్న వర్షాలతో రైతులు సంతోషంతో పంటల సాగును ముమ్మరం చేశారు. ఈనెల 21 వరకు జిల్లాలో 3లక్షల 26వేల 226 ఎకరాలలో వరినాట్లు వేయగా శనివారం నాటికి సాగు విస్తీర్ణం పెరిగింది. జిల్లాలో 3లక్షల 66వేల 281 ఎకరాలలో ప్రస్తుతం వరినాట్లు పూర్తిచేశారు. గత వారం రోజులతో పోలిస్తే జిల్లాలో పంటల సాగు పెరిగింది. జిల్లాలో 5లక్షల 48వేల 472 ఎకరాలలో పంటలు సాగు అవుతాయని అధికారులు అంచనా వేయగా ఇప్పటి వరకు 5లక్షల 318 ఎకరాల్లో పంటల సాగు జరిగింది. ఇంకా 48వేల ఎకరాలలో పంటల సాగు చేయాల్సి ఉంది. జిల్లాలో ఈ వర్షాకాలం 4లక్షల 12వేల 164 ఎకరాలలో వరిపంట సాగు అవుతుందని అంచనా ఉండగా ఇప్పటి వరకు 3లక్షల 66వేల 281 ఎకరాలలో పంట సాగు పూర్తయ్యింది. వర్షాలు ఇలాగే కురిస్తే మిగిలిన విస్తీర్ణం కూడా పూర్తయ్యే అవకాశం ఉంది.

శ్రీరాంసాగర్‌కు పెరిగిన ఇన్‌ఫ్లో

జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు స్వల్పంగా ఇన్‌ఫ్లో పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో శ్రీరాంసాగర్‌లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. శనివారం సాయంత్రం నాటికి 7500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ప్రాజెక్టు నీటిమట్టం 22.053 టీఎంసీలకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 80టీఎంసీలు కాగా ప్రస్తుతం 22 టీఎంసీల నీరు ఉంది. 622 క్యూసెక్కుల నీటిని అధికారులు బయటకు వదులుతున్నారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరే అవకాశం ఉంది.

జిల్లాలో అందుబాటులో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం

భారీవర్షాలు, వరదల దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్తగా జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో 20 మందితో కూడిన రెండు ఎస్‌డీఆర్‌ఎఫ్ టీమ్‌లను అందుబాటులో ఉంచారు. 24 గంటల పాటు ఈ బృందాలు అందుబాటులో ఉంటాయి. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే స్పందించేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712699224, ఇన్‌చార్జి ఆఫీసర్ 8712699225, జిల్లా అగ్నిమాపక అధికారి 8712699141 నెంబర్లకు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(5వ పేజీ తరువాయి)

వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పురాతన, శిథిలావస్థలకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షం నీరు పెద్దఎత్తున నిలిచే కంఠేశ్వర్ రైల్వేకమాన్, ముబారక్‌నగర్ వంటి ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక కేంద్రాలలో ఔషధ నిలువలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కూలిపోయే స్థితిలో ఉన్న నగరంలోని 167 ఇళ్ల యజమానులకు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చామని అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని విషజ్వరాలు ప్రబలిన కాల్పోల్ తండాలో వెంటనే వైద్య శిబిరం నెలకొల్పి పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, రైతుల్లో భరోసా కల్పించేలా అన్ని విక్రయ కేంద్రాలలో స్టాక్ వివరాలతో కూడిన బోర్డును ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌ను పరిశీలించిన కలెక్టర్, బోధన్ ఎమ్మెల్యే

(5వ పేజీ తరువాయి)

వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నివారణ టెస్టులు ఉచితంగా చేస్తారని ప్రైవేటు ఆసుపత్రిలో వీటికి వేల రూపాయల డబ్బులు వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేటుతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జీజీహెచ్‌లో కీలు మార్పిడీ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకున్న సర్జరీలు కూడా చేస్తున్నారని అన్నారు. విద్యారంగ తరహాలోనే వైద్యరంగ పనితీరు మరింత మెరుగుపర్చాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈమేరకు ఆసుపత్రికి అవసరమైన అధునాతన వైద్యపరికరాలు ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తానన్నారు. అంతకుముందు మాతాశిశు ఆరోగ్య కేంద్రం, క్రిటికల్ కేర్ యూనిట్లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


జీజీహెచ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.99,400	రూ.91,500	రూ.1190

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : ది ఫెంటాస్టిక్-4 (తెలుగు) (10.25)
: సయ్యారా (హిందీ) (1.00)
: జురాసిక్ వరల్డ్ (ఇంగ్లీష్) (4.10)
: హరిహర వీరమల్లు (7.00, 10.20)
స్క్రీన్-2 : హరిహర వీరమల్లు (9.40, 1.00, 4.20, 7.40, 11.00)
స్క్రీన్-3 : హరిహర వీరమల్లు (11.05)
: మహావతార్ నర్సింహా (2.25, 7.50)
: ది ఫెంటాస్టిక్-4 (ఇంగ్లీష్) (5.15, 10.40)
స్క్రీన్-4 : సైయ్యారా (హిందీ) (10.20, 1.30, 4.40, 7.50, 11.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : హరిహర వీరమల్లు (1.25, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-2 : హరిహర వీరమల్లు (11.00)
: మహావతార్ నరసింహా (1.55)
: సయ్యారా (హిందీ) (4.30, 7.30, 10.30)
స్క్రీన్-3 : మహావతార్ నరసింహా (11.00, 4.30, 7.30, 10.30)
: సయ్యారా (హిందీ) (1.30)

దేవి : జూనియర్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హరిహర వీరమల్లు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : ది ఫెంటాస్టిక్-4 (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: కొత్తపల్లిలో ఒకప్పుడు (11.15, 2.15, 6.15, 9.15)